క్లుప్తంగా

మహిళల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి

కడప కల్చరల్ / కడప ఎడ్యుకేషన్ : మహిళల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ పురుషుల కళాశాల అధ్యాపకులు డాక్టర్ కల్పన అన్నారు. సోమవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్పన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం అందరూ శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఫలితంగా కుటుంబమంతా అదేస్థాయి పరిణితి చెందిన ఆలోచనలు కలిగి ఉంటుందన్నారు. ఫలితంగా అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. స్టెప్ సీఈఓ సాయి గ్రేస్ మాట్లాడుతూ మహిళా సాధికారత కలిగి ఉండడం వల్ల ఆర్థికంగా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. న్యాయవాది ఉదయశ్రీ మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన జన విజ్ఞాన వేదిక నాయకురాలు అరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన జన విజ్ఞాన వేదిక, యూటీఎఫ్, గ్రామిక మహిళ, ఐద్వా నాయకులను అభినందించారు.

అనుమానిత ప్రదేశాల్లో తనిఖీ



కమలాపురం రైల్వే స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్ఐ పోలీస్ సిబ్బంది

కమలాపురం : జిల్లాలో వరుసగా జరుగుతున్న దొంగతనాలను అరికట్టడంలో భాగంగా కమలాపురం మండలంలోని పలు అనుమానిత ప్రదేశాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. సోమవారం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కమలాపురం సీఐ ఎస్కే రోషన్, ఎస్ఐ విద్యా సాగర్‌లు తమ సిబ్బందితో కలసి రైల్వే స్టేషన్, లాడ్జీలతో పాటు మండలంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను విచారించారు. మీ ప్రాంతాల్లో ఎవరైన కొత్త వ్యక్తులు సంచరిస్తూ ఉంటే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సీఐ 91211 00529, ఎస్ఐ 91211 00532 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



మాట్లాడుతున్న రాజు సంగని

కడప ఎడ్యుకేషన్ : కడప ఎన్‌జీఓ కాలనీలోని లిటిల్ మాస్టర్స్ ప్లే స్కూల్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాస్టర్ మైండ్స్ గ్రూపు ఆఫ్ స్కూల్స్ హైదరాబాదు చైర్మన్ రాజు సంగని హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ, హైదరాబాద్‌లో దాదాపు 100 ప్రీమియర్ బ్రాంచులతో మాస్టర్ మైండ్స్ స్కూల్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఏపీలో మొదటగా కడప పట్టణంలో ప్రారంభించామన్నారు. అకడమిక్ మేనేజర్ లావణ్య దిలీప్, జోనల్ మేనేజర్ బాలకిషన్, సెంటర్ హెడ్ రాయ స్వర్ణలత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ



ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ మనోహర్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో కడప నగరంలోని శ్రీ వివేకానంద బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని ఆ కళాశాల కరస్పాండెంట్ డీఎస్ఆర్ మనోహర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ ఎన్‌సి మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. ఎంపీసీ విభాగంలో తహుర సిద్దిక 463, మాధవి 462, పద్మిని 462, వైష్ణవి 462 మార్కులు సాధించగా.. బైపీసీలో ప్రణతి 430, స్పందన 429 మార్కులను సాధించినట్లు తెలిపారు. అలాగే సీఈసీలో ముస్కన్ 471, ఎంఈసీలో గీతిక 486 మార్కులను సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, డైరెక్టర్‌తోపాటు ప్రిన్సిపాల్ దాదా కలందర్ అభినందించారు.

ఘన సన్మానం



ఆదిత్యరెడ్డిని సన్మానిస్తున్న పార్టీ నాయకులు

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దేవసాని ఆదిత్యరెడ్డిని సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ ఛైర్మెన్ పులి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయనకు శాలువాలు కప్పి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తాం



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



విద్యుత్ శాఖ కడప డివిజన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఈఈ హరిసేవ్యానాయక్



ర్యాలీగా వెళుతున్న ఏపీ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఇతర సంఘాల నేతలు



కడప వైఎస్ఆర్ సర్కిల్: ఇందిరాభవన్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జివి రాఘవరెడ్డి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న వైవీయూ ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ పుత్తా పద్మ తదితరులు



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు



ట్రాన్స్ కో నిలయంలో నివాళులు అర్పిస్తున్న ఎస్ఈలు, ఈఈలు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎస్టీఎఫ్ నాయకులు



రిమ్స్ వైద్య కళాశాలలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్లు, సిబ్బంది

కడప కార్పొరేషన్ : అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తామని పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించి, ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

• విద్యుత్ శాఖ కడప డివిజన్ కార్యాలయంలో ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిసేవ్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈ రామచంద్రారెడ్డి, ఏఈలు బి. రామలింగారెడ్డి, సి. జయచంద్ర, నవనీతబాయి, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

• శంకరాపురంలోని ట్రాన్స్‌కో నిలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్ఈలు క్రిష్ణ కుమార్, ఎస్ఎం బాషా,ఈఈలు సీఎస్ఆర్ మూర్తి, వెంకటేశ్వర్లు, ఎలక్ట్రిసిటీ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీకే వీరభద్రయ్యలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్మరంలో ఏడీఈలు రమణ, అచ్యుత్‌రెడ్డి, విద్యావతి, పీఓ సతీష్, ఎస్ఏఓ మూర్తి, ఏఈలు లక్ష్మి, పవన్, వేణు, చిరంజీవి, పాల్గొన్నారు.

• కడప జిల్లా రజకుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఐక్యవేదిక అధ్యక్షుడు పి. నాగేశ్వరరావు, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున, బీసీ మహాసభ అధ్యక్షుడు పీవీ రమణ, ఉపాధ్యక్షుడు పెంచలయ్య, గున్నా జయరాం, మల్లయ్య, ఎంఆర్‌పీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు సంగటి మనోహర్, ఎస్సీ, ఎస్టీ, మాన వ హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు జేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

• మహాజన రాజ్యం పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఆర్టీసీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి, అలాగే కొత్త కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు సంగటి మనోహర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

• కడప నగరంలోని జువెనైల్ హోంలో మాజీ సైనికుడు ఆవుల దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, జియోన్ కాలేజీ రాజారత్నం ఐజాక్, సూపరింటెండెంట్ వీరయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

కడప కోటిరెడ్డిసర్కిల్ : అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి కొనియాడారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ నేతలు స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్దగల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు లక్ష్మి నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బుడగజంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బుడగజంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దూపం రాజు, డి.శ్రీరాములు, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: బీఆర్ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి, పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

• రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని పాత కడప లో అన్నదానం నిర్వహించారు.

• సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆధ్వర్యంలో నగరంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.సుబ్రహ్మణ్యం, కేసీ బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

• సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. సీపీఎం నాయకులు రామ్మోహన్, దస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని ముందుకు సాగాలని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ పీవీఎస్ బాబు పిలుపునిచ్చారు. నగరంలో డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా క్యాదర్శి గాలి చంద్ర, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మునెయ్య, ఉపాధ్యక్షులు చంద్రగుప్తా, నగర అధ్యక్ష, కార్యదర్శులు గున్నా గోవింద్, ఏసురత్నంతోపాటు రామరాజు పల్లె యువకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం ఆదర్శం

కడప ఎడ్యుకేషన్: అంబేడ్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. సోమవారం ఆ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డీసీసీ బ్యాంకులో...

కడప డీసీసీ బ్యాంకులో బ్యాంకు ఓఎస్‌డీ గుర్రప్ప ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు మేనేజర్లు సంజయ్, నరసయ్య, విశ్రాంతి డిజీఎం సత్యనారాయణ, సూపర్‌వైజర్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైవీయూలో...

యోగివేమన విశ్వవిద్యాలయ ప్రధాన ఆచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, కులసచివులు ఆచార్య పుత్తా పద్మ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డీన్ లు ఆచార్య ఎ.జి.దాము, ఆచార్య వై.సుబ్బరాయుడు, అడ్మిషన్ల డైరెక్టర్ డా టి.లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

• కడప నగర శివార్లలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ఉపకులపతి ప్రొఫెసర్ విశ్వనాథ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

• కడప కొత్త బస్టాండ్ సర్కిల్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు, ఎస్టీఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుపాకుల మురళి, జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• కడప కలెక్టరేట్ కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే. సురేష్ బాబుతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్‌బాషా,, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెన్నకేశవరెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

• ఏపీ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, శ్రీనివాసులు, జిల్లా గౌరవ సలహాదారులు శ్రీపతి కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

దళితుల ఆశాజ్యోతి అంబేడ్కర్

కడప సెవెన్‌రోడ్స్ : భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దళితుల ఆశాజ్యోతి అని అంబేడ్కర్ ఉత్సవ కమిటీ నాయకులు పి.ఓబులపతి, పి.బాలసుబ్బయ్య, పాస్నోలు సుబ్బరాయుడు, బీసీ గంగులు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మోహన్, గోపి, సిరంగి రవి, రాయల్ రమణ, కొండయ్య, పి.మల్లికార్జున తదితరులు పాలొన్నారు.

దళితమిత్ర ఆధ్వర్యంలో..

ఏపీ దళితమిత్ర సంఘం కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, జిల్లా కన్వీనర్ సుబ్బరాయుడు, కో కన్వీనర్ సి.బాబు, పసుపుల మనోహర్, లక్ష్మీప్రసాద్, కొమ్ము శ్రీనివాసులు, వివేకానంద, గౌరీ, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జేసీఐపీ ఆధ్వర్యంలో..

జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. తొలుత ఆర్టీసీ బస్టాండు, కలెక్టరేట్ వద్దగల అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, బీసీ మహాసభ జిల్లా కన్వీనర్ పీవీ రమణ, ఉపాధ్యక్షులు నూకల పెంచలయ్య, జేసీఐపీ నాయకులు గున్న జయరాం, వై.మల్లయ్యతోపాటు వివిధ సంఘాలు, పార్టీల నాయకులు జీవీ రమణ, వైఎం ప్రతాప్‌రెడ్డి, మనోహర్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

రెవెల్యూషనరీ విద్యార్థి ఫోరం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డీఎం ఓబులేశు యాదవ్ , ఎస్ఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు, సూర్యవంశీ యాదవ్, బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ ఉద్యోగుల విభాగం జిల్లా అధ్యక్షులు వేణు, దాసరి శ్రీనివాసులు, నరసింహులు, రెడ్డిసాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో..

అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. విద్యార్థి బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వెలుగులు నింపిన అంబేడ్కర్

కడప రూరల్ : బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా వెలుగులు నింపారని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ రమణ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, కడప అంబేడ్కరిస్టులు, విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాబూ మోజెస్, వై రాజశేఖర్ ,అనిల్‌కుమార్, గరుడయ్య, జీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అండ్ హెల్త్ ఆర్డీ కార్యాలయంలో...

పాత రిమ్స్‌లోని వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, సీనియర్ అసిస్టెంట్స్ బత్తనయ్య, చంద్ర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

కడప కల్చరల్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ అధ్యక్షత వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు

కడప అర్బన్: కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద వున్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి సోమవారం కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.వి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

• కడప రిమ్స్ వైద్య కళాశాలలో, ఐపీ విభాగంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆర్ఎంఓ డాక్టర్ వై. శ్రీనివాసులు, డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఆప్కాస్ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, భాస్కర్, అమూల్య గోల్డ్ షాపు యజమాని పెర్నపాటి ఆంజనేయులు, రిమ్స్ అధికారులు, ఉద్యోగులు పాల్గొని కేక్ కట్ చేశారు. తరువాత అన్నదానం చేశారు.

కూటమి ప్రభుత్వం దూదేకులకు చేసిందేమీ లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దూదేకుల కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ఓ. రసూల్

కడప కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వం దూదేకుల కులస్తులకు చేసిందేమీ లేదని నూర్‌బాష్, దూదేకుల కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ఓ. రసూల్ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ హయాంలో తమ విజ్ఞప్తి మేరకు 125 జీవో ద్వారా దూదేకులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేశారన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా దూదేకులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పాలకమండలిని నియమించారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు దూదేకుల కార్పొరేషన్‌కు రూ.100కోట్లు కేటాయిస్తామని, దూదేకుల కులస్తుల్లో ఒకరికి ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 10 నెలలు అవుతున్నా రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనాలు కూడా ఇవ్వడం లేదని చెప్పారు. ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పిన హామీని కూడా నిలబెట్టుకోలేదన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు టీడీపీ, జనసేన మద్దతు ఇచ్చి ముస్లింల హక్కులను కాలరాశారని ధ్వజమెత్తారు. టీడీపీలోని దూదేకుల కులస్తులంతా ఆ పార్టీకి రాజీనామా చేసి, బయటకు రావాలని డిమాండ్ చేశారు. జూన్ 30లోపు దూదేకుల కార్పొరేషన్‌కు రూ.100కోట్లు ఇవ్వకపోతే విజయవాడలోని వైఎస్సార్ విగ్రహం ఎదుట నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దూదేకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. బాదుల్లా, జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, అబ్దుల్ సుభాన్, అసన్, దస్తగిరి, రజియా బేగం, సాయి హుస్సేన్, అబ్దుల్లా, అబుబకర్, కుళ్లాయప్ప, ఖాసిం పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన మద్దతు వల్లే వక్ఫ్ బిల్లు పాస్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ముస్లిం, మైనార్టీ నాయకులు

కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ, జనసేన మద్దతు వల్లే పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లు పాసైందని వైఎస్సార్‌సీపీ మైనార్టీ కడప నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్ఎండీ షఫీ అన్నారు. సోమవారం మాజీ డిప్యూటీ సీఎం కార్యాలయంలో 35వ డివిజన్ కార్పొరేటర్ షంషీర్, 33వ డివిజన్ ఇన్‌చార్జి చాక్లెట్ గౌస్‌లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇఫ్తార్ విందు సందర్భంగా ముస్లింలపై ఈగ వాలనివ్వనని చెప్పిన సీఎం చంద్రబాబు చేతల్లో చూపలేకపోయారన్నారు. దేశంలో టీడీపీ, జేడీయూ, జనసేన పార్టీల మద్దతు వల్లే వక్ఫ్ బిల్లు పార్లమెంటులో గట్టెక్కిందన్నారు. వీరు మద్దతు ఇవ్వకపోతే అది పాసై ఉండేది కాదన్నారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చిన ఆ పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీపై నిందలు వేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ ఎంపీలకు స్పష్టంగా విప్ జారీ చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీపై తప్పుడు ప్రచారాలు చేసేవారు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు రఫీ, జహీర్, అక్బర్, డిష్ జిలాన్, రాయల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవి చరిత్రను తెలుసుకోవాలి



ఆల్బమ్‌ను ఆవిష్కరిస్తున్న పల్లా శేషయ్య తదితరులు

కడప రూరల్ : శ్రీ చౌడేశ్వరీదేవి చరిత్రను అందరూ తెలుసుకోవాలని వక్తలు అన్నారు. శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మ చరిత్రపైన చౌడం సూరిబాబు గేయంను రచించి, నిర్మించిన ఆల్బమ్‌ను సోమవారం వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్ద అహోబిల క్షేత్ర తొగటవీర క్షత్రియ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు పల్లా శేషయ్య మాట్లాడుతూ ఆదిశక్తి శ్రీ చౌడేశ్వరిదేవి చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుల శంకర్, కాంట్రాక్టర్ ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, డాక్టర్ పట్టెం ప్రత్యూష, శివాంజనేయ, గుండ్లపల్లి ప్రభాకర్, కళ్యా సుధాకర్, పల్లా మురళీక్రిష్ణయ్య పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

కడప ఎడ్యుకేషన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ. 25 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీ జేఏసీ జనరల్ సెక్రటరీ, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. కడపలోని యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్నా పీఆర్సీ కమిటీని నియమించకపోవడం శోచనీయమన్నారు. వెంటనే 12వ పీఆర్సీ కమిటీని నియమించాలని కోరారు. అలాగే 2003 డీఎస్సీ లో నియామకమైన ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మిరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షుడు వై. రవికుమార్, ట్రెజరర్ కె. నరసింహారావు, జిల్లా కార్యదర్శి అజాజ్ అహ్మద్ , రాష్ట్ర కౌన్సిలర్ డి. కృష్ణారెడ్డి, నాయకులు కరీముల్లా, గోపీనాథ్, ప్రభాకర్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరం కో ఆపరేటివ్ కాలనీలో గల ఆంజనేయస్వామి ఆలయ ప్రతినిధుల సాయంతో సోమవారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరవాసి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ చిన్నపాటి కూలీ పనులు చేసుకునే వారికి అన్నదానం చేయడం అభినందనీయన్నారు. దాతలు పేదల పట్ల తమవంతుగా తోడ్పాటు అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.